



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 20-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 208 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# రాష్ట్ర సంక్షేమ సారథులు వాలంటీర్లే...

- ప్రజలకు ప్రభుత్వానికి వారధులైన వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రాష్ట్ర వ్యాప్తంగా 243 కోట్లతో.. 2.33 లక్షల వాలంటీర్లకునగదు పురస్కారాలు
- లంచాలు, వివక్ష లేని వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబుకు కడుపుమంట
- వాలంటీర్లు సత్కాల సభలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు







విజయవాడ: (విజయభాను న్యూస్) : వాలంటర్లే రాష్ట్రానికి నిజమైన సంక్షేమ సారథులు.. ప్రభుత్వం తలచిన మంచిని ప్రతి గడపకు వాస్తవ రూపంలో తీసుకెళ్లి ఆప్యాయంగా లబ్ధిదారులకు చేరుస్తున్న వాలంటీర్లకు నా సంపూర్ణ మద్దతు. లంచాలు, వివక్ష లేని వాలంటీర్ వ్యవస్థ గత టీడీపీ ప్రభుత్వంలోని జన్మభూమి కమిటీల గంజాయి వనం స్థానంలో ఎదిగిన ఓ తులసి వనం. ప్రజలకు మంచి చేయడం కోసం అడుగులు వేస్తున్న వాలంటీర్లే ఈ జగన్ సైన్యమని గర్వంగా చెబుతున్నా.. సీఎం జగన్

ఒకటో తేదీన సర్యోదయానికి ముందే వృద్ధుల గడపకు పెన్షన్ కానుక ఇవ్వడంతో పాటు ప్రతి ప్రభుత్వ పథకాన్ని లంచాలు, వివక్ష లేకుండా లబ్ధిదారులకు చేరుస్తూ వారి కళ్లలో ఆనందం నింపుతున్న వాలంటీర్ల సేవలు అద్భుతమని సీఎం జగన్ కొనియాడారు. ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు చేర్చి నిజమైన ప్రజా సేవ చేస్తున్న వాలంటీర్లు కేవలం సేవకులు కాదని స్వచ్ఛంద సైనికులని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారుధులుగా ఉన్న ఈ వాలంటీర్ సైన్యం ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన దోపిడీ.. నేడు ఎవరి సహకారం లేకుండా ప్రజలకు అందుతున్న సంక్షేమ లబ్ధికి మధ్య తేడాను వివరించాలని సూచించారు. జగన్ పెట్టుకున్న నమ్మకమే వలంటీర్లు అంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. వరుసగా మూడో ఏడాది అద్భుత సేవలు అందించిన వాలంటీర్లను సత్కరించే వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని సీఎం జగన్ విజయవాడలోని ఏ 1 కన్వెన్షన్ వేదికగా ప్రారంభించారు. ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసగా మూడో ఏడాది గ్రామ, వార్డు సచివాలుయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తున్న వలంటీర్ వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు అండ్ కో, ఎల్లో మీడియాకు తీవ్రమైన కడుపు

తరువాయి 2లో..

## సిద్దూ, డీకేఎస్ అండ్ కో ప్రమాణం నేడు



బెంగళూరు/ఢిల్లీ: కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య నేడు మే 20) ప్రమాణం చేయనున్నారు. ఇదే వేదికగా పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ డిప్యూటీ సీఎంగా, మరో 28 మంత్రులు సైతం ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక కేబినెట్ కూర్పు కోసం సిద్ధూ, డీకేఎస్‌లు కలిసి ఇవాళ మరోసారి హస్తినకు వెళ్లారు.

ఈ క్రమంలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు ముఖ్యనేతలను కలిశారు. అనంతరం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక

తరువాయి 2లో..

## ఆర్బీఐ సంచలన నిర్ణయం..

### రూ.2 వేల నోటు ఉపసంహారణ

ముంబయి: రూ.2వేల నోట్లపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారులకు రూ.2వేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. రూ.2వేల నోట్ల నోట్లను చలామణి నుంచి ఆర్‌బీఐ ఉపసంహరించుకోనుంది. రూ.2వేల నోట్లు ఉన్నవారు ఈనెల 23 నుంచి సెప్టెంబరు 30లోగా బ్యాంకులు, ఆర్‌బీఐ కార్యాలయాల్లో మాత్రమే మార్చుకోవాలని సూచించింది. 2016లో నోట్ల రద్దు సందర్భంగా రూ.2వేల నోట్లను తెచ్చిన ఆర్‌బీఐ.. 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2వేల నోట్ల ముద్రణను నిలిపివేసింది. దేశంలోని 19 ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనూ రూ.2వేల నోట్లు మార్చుకునే సౌలభ్యం కల్పిస్తున్నట్టు పేర్కొంది. ఒక విడతలో బ్యాంకులో రూ.20వేల చొప్పున మాత్రమే మార్చుకునేందుకు వెసులుబాటు కల్పించారు. డిపాజిట్ విషయంలో మాత్రం ఎలాంటి నిబంధనలు విధించలేదు. బ్యాంకు రోజు వారీ



కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా నోట్ల మార్పిడి ప్రక్రియ చేపట్టాలని ఆర్‌బీఐ సూచించింది.

ఆర్‌బీఐ ఏం చెప్పిందంటే..?

2016 నవంబర్‌లో రూ.1000, రూ.500 నోట్ల రద్దు నేపథ్యంలో నగదు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.2వేల నోట్లను తీసుకొచ్చి నట్లు ఆర్‌బీఐ తెలిపింది. 2018-19లోనే ఈ నోట్ల ప్రింటింగ్‌ను నిలిపివేసింది. 2017 మార్చి నాటికి చలామణీలో ఉన్న నగదు మొత్తంలో రూ.2వేల నోట్ల వాటా 89 శాతంగా ఉంది. 2018 మార్చి 31 నాటికి రూ.6.72 లక్షల కోట్లుగా ఉండగా.. 2023 మార్చి నాటికి


తరువాయి 2లో..

### జగన్ ఏం చర్యలు తీసుకున్నారో

## ఆ దేవుడికే ఎరుక

అమరావతి: ఏపీ ప్రభుత్వ తీరుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి విమర్శల బాణం ఎక్కుపెట్టారు. అన్నమయ్య డ్యామ్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసాలను వివరిస్తూ ఆయన వరుస ట్వీట్లు చేశారు. “గతంలో భారీ వర్షాలకు అన్నమయ్య డ్యామ్ మట్టికట్ట తెగింది. భారీగా వచ్చిన వరదల వల్ల పలువురు జల సమాధి అయ్యారు. ఈ ఘటనపై సీఎం జగన్ వేసిన ఉన్నతస్థాయి కమిటీ ఏమైందో? ఆయన ఏం చర్యలు తీసుకున్నారో దేవుడికే

తరువాయి 2లో..






# ఏపీలో ఎండల నుంచి ఉపశమనం

- పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు - మరో రెండ్రోజుల పాటూ వానలు



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మొన్నటి వరకు నిప్పుల కొలిమిని తలపించింది. ఎండల దెబ్బకు జనాలు అల్లాడిపోయారు.. ఉష్ణోగ్రతలు ఏకంగా 47 వరకు నమోదయ్యాయి. ఉక్కపోత, వేడి గాలులతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.. ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టాలంటేనే భయపడ్డారు. అయితే సమ్మర్ హీట్ నుంచి రిలీఫ్ ఇస్తూ చల్లని కబురు చెప్పింది వాతావరణశాఖ. బంగాళాఖాతం నుంచి తేమ గాలులు రాయలసీమ, కోస్తా జిల్లాల్లోకి వీస్తున్నాయి. ఈ ప్రభావంతో రెండు రోజుల పాటూ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. కోస్తాలోని జిల్లాలతో పాటూ రాయలసీమలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయంటున్నారు. అంతేకాదు గురువారం ఏపీ వ్యాప్తంగా పలు జిల్లాల్లో గాలి వాన భీభత్సం సృష్టించింది. ఈ వర్షం, గాలుల దెబ్బకు వృక్షాలు నేలకూలాయి. అక్కడక్కడా విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. .శ్రీకాకుళం, పల్నాడు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, నెల్లూరుతో పాటూ మరికొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఇటు తిరుమలలో కూడా గురువారం భారీ వర్షం పడింది. ఈ వానలతో ఎండల నుంచి కాస్త రిలీఫ్ పొందారు జనాలు.

**ఏపీని కరుణించిన వరుణుడు**

మరోవైపు ఈ ఏడాది జూన్ 15 నాటికి ఏపీలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రతి ఏటా మే 20 నాటికి అండమాన్ సముద్రం, దక్షిణ బంగాళాఖాతంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ప్రతి ఏటా జూన్ 1 నాటికి కేరళను తాకేవి. ఈ ఏడాది మాత్రం మూడు రోజులు ఆలస్యంగా జూన్ 4న కేరళను తాకే అవకాశం ఉందని చెబుతున్నారు.

# బాబు క్షమాపణ చెప్పాలి



మధురవాడ (విజయభాను న్యూస్) : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా సెంటు భూమి దేనికి సరిపోతుంది అంటూ చేసిన అనుచిన వ్యాఖ్యలను ఖండిస్తూ భీమిలి నియోజకవర్గం జోన్ 2 పరిధి 5,6,7 వార్డుల వైస్సార్సీపీ నాయకులు కొమ్మాది కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో చేయలేని అభివృద్ధి మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చేస్తుంటే ఈ ప్రతిపక్ష నేత చూసి ఓర్వలేక మతి భ్రమించి ఏవేవో మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 40 ఏళ్ళ చరిత్ర లో పేదలకు కనీసం గజం భూమి కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు బుద్ధి తెచ్చుకుని పేదలకు ఇస్తున్న ఇళ్లకు అడ్డుపడకుండా ఉండాలని, లేని పక్షంలో తమ పోరాటాన్ని ఉద్రిక్తం చేస్తామని అన్నారు. అలాగే అభీహుయువృద్ధికే చిరుమనగా ఉన్న తమ నాయకుడు ను అపహేళన చేస్తూ విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 5,6,7 వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంత్ రావు, బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసు, కుడితి రామారావు, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, పోతిన సురేష్, పిల్లా రమణ, గుంటుబోయిన సంజీవ్, సియాద్రి కనకరాజు, కురిటి లోహిత్ జేఎస్ రెడ్డి, మహిళా నాయకురాలు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర తీర స్వచ్ఛతలో అందరూ భాగస్వామ్యం కండి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : సాగర్ తీర స్వచ్ఛతలో స్వచ్ఛంద సంస్థలు, నగర పౌరులు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా భారతదేశం నిర్వహిస్తున్న జి-20లో భాగంగా ఈ నెల 21వ తేదీ ఆదివారం ఆర్కే బీచ్ నుంచి వైఎంసిఏ వరకు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత జన్ భాగీదారి లో భాగంగా మెగా బీచ్ క్లీనప్ కార్యక్రమం ఉదయం 6.00గంటల నుండి నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెం టు సభ్యులు, ఎమ్మెల్సీలు, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, జిల్లా యంత్రాంగంచే నిర్వహించబడు తున్నదని, కావున నగర పౌరులు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ఎన్జీవోస్, ఆర్డబ్ల్యూఎస్, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## జీవిఎంసి కమిషనర్ ఆకస్మిక తనిఖీ



మధురవాడ (విజయభాను న్యూస్) : చెత్త పోగులు తొలగింపులో అలసత్వం ప్రదర్శించరాదని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్ 2 లోని 5, 7 వార్డుల శ్యాం నగర్ కోలనీ, స్వతంత్ర నగర్, మల్లయ్య పాలెం, ఆర్టిసి కోలనీ తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో అధికంగా చెత్తపోగులు కనిపిస్తున్నాయని, రోడ్లు స్వీపింగ్ సరిగా చేయడం లేదని వెంటనే చేత్తపోగులు ఎత్తించి రోడ్లను శుభ్రపరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

శ్యాంనగర్ కాలనీ బాలుర వసతి గృహం వద్ద అధికంగా వ్యర్ధాలు పేరుకుపోయి ఉన్నాయని అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు ఉదయం 6.00 గంటల నుండి విధులలో ఉండాలని, పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి, ఎవ్వరికి నిర్దేశించిన పనులను వారిచే చేయించాలని ఆదేశించారు. ప్రధానంగా కాలువలు, గెడ్డలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని శుభ్రపరచాలన్నారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు పాయింట్ లలో ఉండాలని, వాహనాలు డైరీ తప్పనిసరిగా రాయాలన్నారు. వార్డులలో పందులు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని నిర్మూలించాలని అధికారులు ఆదేశించారు. ఫ్రైడే - డ్రైడే సందర్భంగా దోమలు వృద్ధిని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వలు లేకుండా ప్రజలలో అవగాహన కలిపించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు యాంటీ లార్వా మందును పిచికారీ చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. అనంతరం సీతకొండ వద్ద వైఎస్ఆర్ వ్యూ పాయింట్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికా అధికారి బి సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా శ్రీ సింహాద్రినాధుని నిత్య కళ్యాణం



సింహాచలం :శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు.

పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమ నీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## విజయనగరం అదనపు ఎస్పీగా అస్మా ఫర్హీన్



విజయనగరం : కృష్ణా జిల్లా సెబ్ అదనపు ఎస్పీగా పని చేస్తున్న శ్రీమతి అస్మా ఫర్హీన్ ను విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా నియమిస్తూ రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా మే 19న ఉత్తర్వులు జారీ చేశారు. సెబ్ అదనపు ఎస్పీ గా అదనపు బాధ్యతలు నిర్వహించవలసిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో SEB అదనపు ఎస్పీగా కృష్ణా జిల్లా నుండి అటాచ్మెంట్ పై ఆమె పని చేస్తున్నారు.

2012లో పోలీసుశాఖ లో డైరెక్ట్ డిఎస్పీ గా ఎంపికైన శ్రీమతి అస్మా ఫర్హీన్ గారు రాజమండ్రి, విజయనగరం పోలీసు శిక్షణ కళాశాలలో డిఎస్పీ హోదాలో పని చేశారు. అదనపు ఎస్పీగా ఉద్యోగ ఉన్నతిని పొంది కృష్ణా, విజయనగరం జిల్లాల్లో %ూజుదీ% అదనపు ఎస్పీగా సమర్థవంతంగా పని చేసి, మద్యం అక్రమ రవాణకు కళ్లెం వేయడంతో పాటు, విద్యార్థులు, ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

## శుక్రవారం టౌన్ ప్లానింగ్ "స్పందన"కు 5 ఫిర్యాదులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జివియంసి పరిధిలో ఉన్న 8 జోన్ల లో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంపై అదికంగా వస్తున్న పిర్యాదులు నేపద్యంలో జివియంసి కమీషనర్ సి ఎం సాయి కాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. జివిఎంసి సిటీ ప్లానార్ బి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డిసిపిలు, ఎసిపిలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, డబ్ల్యూపిఆర్ఎస్ సిబ్బంది, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో 3వ జోన్ నుండి 2, 4వ జోన్ నుండి 1, 5వ జోన్ నుండి 1, 3వ జోన్ నుండి 1 ఫిర్యాదులు, మొత్తం 8 పిర్యాదులు అందినట్లు జివిఎంసి కమీషనర్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

మహా నగరపాలక సంస్థ పరిధి లో ఉన్నటువంటి 8 జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘున, భవన నిర్మాణ వ్యర్థాలు పై ఎటువంటి పిర్యాదులైనా జివిఎంసి టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ : 1800 4250 0009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియపరచవచ్చని, అలాగే ఫోన్ నెంబర్ : 81878 97569కు వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలతో సమస్యలను తెలియపరచవచ్చని ఆదేశించామని కమిషనర్ తెలియజేశారు. ఈ స్పందనలో డిసిపిలు ఎస్. రత్నకుమార్, నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర సంక్షేమ సారథులు వాలంటీర్లే...

మంట వస్తోందని విమర్శించారు. ఆజోమ్లా ట్యాబ్లెట్ వేసినా కూడా ఈ కడుపు మంట తగ్గదని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు ఎంత సేపూ తన దోపిడీ జన్మభూమి కమిటీలపైనే చూపంతా ఉంటుందని విమర్శించారు. దీనికి తోడు ప్రజలకు మంచి చేస్తున్న వాలంటీర్లను అల్లరి మూకలు అంటూ అవమానించేందుకు బుద్ధాండాలంటూ ఫైర్ అయ్యారు.

**వాలంటీర్ వ్యవస్థే జగన్ మహా సైన్యం..**

ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్క విషయంలోనూ తోడుగా నిలుస్తున్న వాలంటీర్ వ్యవస్థే తన మహా సైన్యమని సీఎం జగన్ పేర్కొన్నారు. ఒకటో తేదీన ఇంటి దగ్గరికి వచ్చి పెన్షన్ ఇచ్చే మన లాంటి వాలంటీర్ వ్యవస్థను ఎక్కడైనా చూశామా.. అని సీఎం జగన్ ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలు అరాచకాలు, వివక్షలు ఇక రాష్ట్రంలో ఉండరాదనే లక్ష్యంతోనే వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. తులసి వనం లాంటి వాలంటీర్ వ్యవస్థను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చ గలిగే శక్తి మీకే ఉందన్నారు. మనందరి ప్రభుత్వంలో పేదలకు చేసిన ప్రతి ఒక్క మంచి కూడా మీ చేతుల మీదుగా మీ ద్వారానే జరిగింది కాబట్టి వాలంటీర్లకు తాము ప్రజా సేవకులమని చెప్పుకునే హక్కు ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని, నిజాన్ని ప్రజలకు చెప్పే బాధ్యత కూడా వలంటీర్లు భుజాలపై ఉందన్నారు. మన ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ పథకమైనా వలంటీర్ల చేతల మీదుగానే అందిస్తున్నామని, పెన్షన్ మొదలు.. రేషన్ కార్డుల వరకు ఏదైనా వలంటీర్ల ద్వారానే ప్రజలకు అందుతోందని సీఎం జగన్ గుర్తు చేశారు.

**నిజాలు చెప్పాల్సిన సత్య సారథులు వాలంటీర్లే..**

ప్రతి గడప వద్ద ప్రభుత్వ పథకమంటే లంచాలకు తావివ్వకుండా, వివక్ష లేకుండా కనిపించేవాళ్లే వాలంటీర్లని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇంత మంచి జరుగుతున్నా నవరత్నాల పాలనలో 2.10 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి చేర్చినా ఎల్లో మీడియాను చంద్రబాబు అండ్ కో అబద్ధాలు, అసత్య ప్రచారాలు మానడం లేదని విమర్శించారు. నాన్ డీబీటీతో కూడా కలుపుకుంటే మొత్తంగా మూడు లక్షల కోట్లు నేరుగా ప్రజలకు మంచి చేశామని చంద్రబాబు తన జీవిత కాలంలో ఏనాడైనా ప్రజలకు ఇంత మంచి చేసే పాలన చేశారా అని ప్రశ్నించారు. దీంతో కడుపుమంటతో ఓర్వలేక అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి అన్యాయమైన రాజకీయాలతో మనం పోరాడుతున్నామని. మన పేదల ప్రభుత్వంపై పెత్తందారీల దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గుర్తించాలన్నారు. ఈ తరుణంలో ప్రతి గడపకు వెళ్లి నిజం చెప్పగలిగిన సత్యసారథులు వాలంటీర్లే అన్నారు. మన ప్రభుత్వ బలం నేరుగా ప్రతి గడపకూ వెళ్లే వలంటీర్లే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫిలాసఫీ, నవరత్నాల పాలసీకి ప్రతి రూపంగా నేడు వాలంటర్లు నిలిచినందకు గర్వంగా ఉందన్నారు.

ఈ ప్రభుత్వంలో వాలంటీర్లు చేస్తోంది ఒక సేవ అని ఇక్కడ మిమ్మల్ని పలానా పని చేయకూడదు అంటే గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, లక్ష్యాలు, సేవల కోసం దన్నుగా నిలబడుతున్న వ్యవస్థే వలంటీర్లు అన్నారు. సేవా భావంతో తీసుకున్న వాలంటీర్ల పోస్టు మీ అభ్యుదయ భావాలు, రాజకీయ స్వేచ్ఛకు ఎలాంటి అడ్డంకి కారాదన్నారు. వాలంటీర్లను లీడర్లుగా చేస్తానని మొదటి సమావేశంలోనే తాను చెప్పానని ఖచ్చితంగా అది జరిగి తీరుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు మీరేనని, ప్రజలకు మరింత మంచి చేసేందుకు అండగా నిలవాలని కోరారు.

**వాలంటీర్ వ్యవస్థపై దుష్టచతుష్టయం కక్ష..**

వాలంటీర్లు ఇంత మంచి చేస్తున్నా విమర్శలు గుప్పిస్తున్న దుర్మార్గంగా మాట్లాడుతున్న చంద్రబాబు అండ్ కో, దుష్టచతుష్టయం చూస్తే వీళ్లు మనుషులేనా అని అనిపిస్తుందని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యోదయానికి ముందే ఇంటికి ముసలి వాళ్లకు పెన్షన్ ఇచ్చి చిరునవ్వుతో వెళుతుంటే వెటకారం చేస్తూ తెల్లవారుజామునే తలుపులు తడుతున్నారని విద్వేశాలు ఆపాదిస్తున్న టీడీపీని మరచిపోరాదని గుర్తు చేశారు. మాజీ సీఎం చంద్రబాబు ఏకంగా వాలంటీర్లను చులకన చేసేలా మద్యం తాగి ఇళ్లకు వెళతారని, అల్లరి మూకలని అపహాస్యం చేశారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను తీసేసి జన్మభూమి కమిటీలు తెస్తామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇన్ని దుష్ట కోణాల మధ్య నమ్ముకున్నది దేవుడి దయ ప్రజల ఆశీస్సులు, వలంటీర్ల తోడ్పాటే అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**వలంటీర్లకు వందనం కార్యక్రమం సాగేదిలా..**

మూడో ఏడాది వలంటీర్లకు వందనం కార్యక్రమం కింద సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల పాటు వలంటీర్లను సత్కరిస్తుంది. సేవా మిత్ర అవార్డు కింద రూ. 10 వేలు నగదు బహుమతి సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జితో స్కరించనున్నారు. ఈ విభాగం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాదిలో ఎటువంటి ఫిర్యాదులు వివాదాలు లేకుండా పనిచేసిన 2,28624 మందికి నిలిచారు. సేవా రత్న అవార్డు కింద రూ. 20 వేల నగదు, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ మెడల్ అందించనున్నారు. ఈ విభాగం కింద ప్రతి మండలం లేదా మున్సిపాలి పరిధిలో 5 మంది చొప్పున మున్సిపల్ కార్పొరేషన్లలో 10 మంది చొప్పున ఉత్తమ వాలంటీర్లగా పనిచేసిన 4220 మంది నిలిచారు. సేవా వజ్ర అవార్డు కింద రూ. 30 వేల నగదు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ అందించనున్నారు. ఈ విభాగం కింద 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 5 మంది వలంటీర్లు అనగా మొత్తం 875 మంది నిలిచారు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం..

రూ.3.62 లక్షల కోట్లకు తగ్గింది. అంటే చలామణీలో ఉన్న మొత్తం నగదులో 10.8 శాతానికి తగ్గిందని ఆర్బీఐ తెలిపింది.

'క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ.2వేల నోట్లను చలామణీని వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ తెలిపింది. అయితే, రూ.2వేలు నోటు అనేది ప్రస్తుతం లావాదేవీలకు వినియోగించుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. 2013-14లోనూ ఇదే తరహాలో సర్క్యులేషన్‌లో ఉన్న నోట్లను వెనక్కి తీసుకుందని ఆర్బీఐ గుర్తుచేసింది.

కాబట్టి ప్రజలు రూ.2 వేల నోట్లను ప్రజలు మార్పిడి చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. ఏదైనా బ్యాంక్ శాఖ నుంచి మే 23 నుంచి రూ.2వేల నోట్లను మార్పిడి చేసుకోవచ్చని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకసారి గరిష్ఠంగా రూ.20వేల విలువైన నోట్లను మార్పు చేసుకోవచ్చని పేర్కొంది. తమ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను సెప్టెంబరు 30, 2023లోగా బ్యాంకుల్లో డిపాజిట్ చేసి, నగదును మార్చుకోవాలని ప్రజలకు సూచించింది.

అలాగే, అన్ని బ్యాంకులూ రూ.2వేల నోటును జారీ చేయడం నిలిపివేయాలని ఆర్బీఐ సూచించింది. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని ఆదేశించింది.

## జగన్ ఏం చర్యలు తీసుకున్నారో ఆ దేవుడికే ఎరుక

ఎరుక. ఏడాదిలో డ్యామ్‌ను పునర్నిర్మిస్తామన్న హామీ ఏమైంది రివర్స్ టెండరింగ్ పేరుతో అస్మదీయుడు పొంగులేటికి పనులు అప్పజెప్పారు. 18 నెలలవుతున్నా నేటికీ అక్కడ వీసమెత్తు పనులు చేయలేదు" అని పవన్ ఆరోపించారు.

## సిద్ధూ, డీకేఎస్ అండ్ కో ప్రమాణం నేడు

గాంధీతోనూ భేటీ అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుపై ఈ భేటీ జరిగనట్లు తెలుస్తోంది. "మంత్రి వర్గ జాబితాను కాబోయే సీఎం, డిప్యూటీ సీఎంలు పార్టీ సెక్రటరీ ఇంఛార్జితో చర్చించాక సిద్ధం చేశారని, దీనికి పార్టీ అధ్యక్షుడి ఆమోదం లభించడమే తరువాయి" అని కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే(మల్లికార్జున ఖర్గే తనయుడు) పేర్కొన్నారు. ఇప్పటికే కేబినెట్ లిస్ట్‌కు ఆమోద ముద్ర పడినట్లు తెలుస్తోంది.

బెంగళూరులోని శ్రీ కంఠీరవ అవుట్‌డోర్ స్టేడియంలో శనివారం ముఖ్యమంత్రి, కేబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలను, మళ్లింపును ప్రకటించారు బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు.

గ్రామ సచివాలయం
దాకమర్రి

## టెండరు ప్రకటన

**రేఖా నెం. 13/2023,** **తే10.05.2023ది.**

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామ పంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను 2023-24 సం. నకు కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు **తే 20.05.2023ది**న మధ్యాహ్నం గం.12ల వరకు దాకమర్రి గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు ఆదేరోజు మద్యాహ్నం గం.3.00లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొన దలచినవారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

### షెడ్యూలు

| క్ర.సం. | పని వివరము | పనివారి సంఖ్య | ధరావత్తు రూ. |
|---|---|---|---|
| 1. | పారిశుద్ధ్య పనులు | 09 | |
| 2. | వీధి లైట్లు నిర్వహణ & బిగింపు పనులు | 02 | |
| 3. | మంచి నీటి పంపు ఆపరేటింగ్ నిర్వహణ పనులు | 05 | |
| 4. | మంచినీటి పైపులైన్లు నిర్వహణ (ప్లంబర్) పనులు | 01 | 5,000 |

**గమనిక:** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/-xxxxxxxxxxxx
పంచాయితీ కార్యదర్శి, దాకమర్రి
భీమునిపట్నం (మం.)

(అసలుకు సరైన నకలు)

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.1625/2022**

Between :
**State Bank of India, SME Centre,**
Collectorate Compound, Maharanipeta,
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
M/s. Mak Sea Food, Prop: Ambati Yellaji & Another Defendants

**SUMMONS**

To,
**D-1: M/s. Mak Sea Food,** Prop: Ambati Yellaji,
Shop No.28, Opp. Union Office, Fishing Harbour,
Ward-24, Visakhapatnam-530001.
**D-2: Ambati Yallaji,** S/o.Pothayya,
Hindu, aged 45 years, Proprietor: M/s.Mak Sea Food,
D.No.22-79-4, Bendupaandu Veedhi, Changalarao Peta,
Visakhapatnam-530001.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-07-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon ble Court either in person or through duly instructed Advocate on **21-07-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon ble Court)
**K. VEDAVATHI,**
Advocate
Visakhapatnam.
**Cell: 7396518669.**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT: VISAKHAPATNAM**
**Crl. M.P.1117/2022 in D.V.C.120/2019**

Between :
Bodduru Mary Aseervadh Petitioner
And
Bodduru Jaya Kumar & another Respondents

**NOTICE**

To,
**Respondent No.1:**
**Bodduru Jaya Kumar**, S/o. late Prem Kumar, Christian, aged about 32 years, Photographer, R/at D.No.14-296/1, Lakshmi Nagar, Gopalapatnam, Visakhapatnam-27.

Please take notice that the above named petitioner filed the above petition against you under Section 31 of protection of women from Domestic Violence Act., and the matter stands posted to **02-06-2023** for your appearance. You are hereby required to appear before the Hon ble Court either in person or through duly instructed Advocate on **02-06-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon ble Court)
**T. ANANDA RAO**
Advocate
Visakhapatnam,
**Cell : 9949251626.**

### ఘనంగా కార్మిక ఉద్యమనేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం

భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : కార్మిక ఉద్యమ నేత సిపిఎం పార్టీ వ్యవ స్థాపకు లలో ఒకరైన కామ్రేడ్ పుచ్చలపల్లి సుంద రయ్య 38వ వర్ధంతి భీమిలి సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తగరపు వలస మార్కెట్ లో ముఠా సంఘం అలాగే బైపాస్ రోడ్డు శిరిడి సాయి ఆటో స్టాండ్ పరిధిలో కార్మి కులు నివాళులర్పించి సంతా పం తెలిపారు. జోహార్ సుంద రయ్య జోహార్ సుందరయ్య అని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సిఐటియు భీమిలి జోన్ కమిటీ నాయ కులు రవ్వ నర్సింగ రావు, ఎస్.అప్పల నాయుడులు మాట్లాడుతూ సుందరయ్య చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిదనీ, ప్రజల కోసం, కార్మికుల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవని చెప్పారు. ప్రతీ ఒక్కరూ సుందరయ్య ఆశ యాలను ముందుకు తీసు కెళ్లాలని, కార్మికులకి పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ముఠామేస్త్రి రీసు చిన్నారావు, సిహెచ్ కొత్త రెడ్డి, రీసు నర్సింగరావు, శివ, నేలత రాము, అధ్య క్షులు పెంటం రాజు, పళ్ళ రామకృష్ణ, అలబోని కన్నా, నమ్మి శ్రీను, పల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.348/2018**

Between :
Nakka Prasanth, Rep. his Mother Nakka Sanakari ...Plaintiff
And
Nakka Ramana & 11 others ...Defendants

**SUMMONS**

To,
**Respondent No.12:**
**Tulasi,**
C/o. Korada Mouli Sankar,
Opposite Gayathri College,
Thota Palem, Vizianagaram.

Please take summons that the above named plaintiff filed the above suit against you & others for partition the land an extent of Ac.1.60 cents situated in Survey No.70/1&2 of Muddadapeta Village,Dakamarri Panchayat, Bheemili Mandal, and an extent of 0.16 cents in Survey No.70/1 of Muddadapeta Village, Dakamarri Panchayat, Bheemili Mandal and the said matter coming for your appearance and the above suit and stands posted to **06-07-2023,** therefore you should attend personally or through Advocate on **06-07-2023 at 10:30 A.M** before the above Hon ble Court, if you failed to attend, the Hon ble Court will be decided the matter in your absence.

(By Order of the Hon ble Court)
**G. PARVATEESWARA RAO,**
Advocate
Visakhapatnam,
**Cell: 8801200039.**

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.1471/2022**

Between :
State Bank of India, SARW, RACPC-1
A.O: Balaji Nagar, Siripuran Jn.,
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
Smt. Bandi Nagaratnam ...Defendant

**SUMMONS**

To,
**The Defendant:**
**Smt. Bandi Nagaratnam,** W/o. Prasad,
Hindu, aged 35 years, R/at D.No.14-215,
Nehru Nagar, Arilova, TIC Point, (Bus Stop)
Visakhapatnam-530040.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **28-06-2023** for your appearance. You are hereby required to appear before the **28-06-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon ble Court)
**BEVARA (K) DEEPTHI SREE,**
Advocate
D.No.4-5-52, Srinagar,
Visakhapatnam,
**Cell: 9676522746.**

# నాట్యంలో శిక్షణ




ములగాడ (విజయభాను న్యూస్) : మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు నాట్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. వివిధ సినీ గీతాలకు, జానపద గేయాలకు జాతీయ సేవా పథకం వాలంటీర్లు అలేఖ్య,లావణ్య నాట్యంలో శిక్షణ ఇచ్చారు. చిన్నారులంతా ఉత్సాహంగా ఈ నాట్య సాధనలో పాల్గొన్నారు. 12 ఏళ్ల లోపు చిన్నారులకు అనేక రకాల ఇండోర్ గేమ్స్ ను నిర్వహించారు. విజేతలకు ప్రముఖ కవి కె. సత్తిరాజు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతోపాటు కార్మిక నాయకులు బి. సత్యానందం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు వివిధ రకాల పుస్తకాలను అధ్యయనం చేశారు.

# వేసవి విజ్ఞాన శిబిరాలును
## సద్వినియోగం చేసుకోవాలి




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వేసవి విజ్ఞాన శిబిరాలును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ అధికారి డి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో నేటికీ 12వ రోజుగా కొనసాగుతున్న విజ్ఞాన వేసవి శిబిరాలులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. సెల్ఫ్ ఇంట్రడక్షన్ హిందీలో చెప్పడంతో, హిందీ భాషా పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హిందీ భాష ఒక్కటే కాకుండా అన్ని భాషలు నేర్వగలిగినప్పుడే ఎక్కడికి వెళ్ళినా విజయం సాధించవచ్చున్నారు.

ఈ శిబిరంలో సుమారు 25 మంది విద్యార్థులు, అచ్యుత స్కూల్ టీచర్స్ తేజాంబిక తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం



విశాఖపట్నం : విజయభాను న్యూస్ విశాఖ దక్షిణ నియోజకవర్గ 35 వ వార్డు పరిధిలో ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం కోచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రారంభం చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ వెల్లూరు భాస్కర రావు ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విచ్చేసి పిల్లలందరికీ సమ్మర్ క్యాంప్ డైట్ వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది విల్లూరి భాస్కరరావు కార్పొరేటర్ మాట్లాడుతూ ఒక దేశ కీర్తిని ఖ్యాతిని వెలుగొంది చాటి చెప్పే స్పోర్ట్స్ ని అటువంటి స్పోర్ట్స్ మీ అందరికీ కూడా గోల్డెన్ ప్లాట్ఫారం అని ఈ రోజున ప్రతి ఒక్కరు కూడా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

# సుపరిపాలన బీజేపితోనే సాధ్యం -కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్): మచిలీపట్నం జిల్లా గన్నవరంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావుని,రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుని ,మాజీ ఎంఎల్సి ,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పీవీఎన్ మాదవ్ ని గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ వైసీపీ వ్యతిరేక పాలనపై చార్జ్ షీట్ కార్యక్రమం పై సమీక్షా సమావేశం జరిగిందని అనంతరం దేశ ప్రదాని మోదీ తొమ్మిదేల్ల సుపరిపాలనపై నెల రోజులపాటు ప్రతి నియోజకవర్గంలో చేయవలసిన సేవాకార్యక్రమాలపై పలు సూచనలను రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన డిల్లీ నుండి వచ్చిన ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ్ మరియు బీజేపి జాతీయ కార్యదర్శి శివప్రకాష్, సహ ఇంచార్జ్ సునీల్ దేవదర్ జాతీయ ప్రదాన కార్యదర్శి పురందేశ్వరి పలు సూచనలు చేసారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో...

నాయకులు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు ,మహేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1న శ్రీ ఐశ్వర్యలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీ ఐశ్వర్యలక్ష్మి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ జూన్ 1 న ఉదయం 8 గం. కు శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల కుటుంబ సభ్యుల స్వహస్తములతో ప్రతిష్టించ బడునని ఆలయ ట్రస్టీలు తెలిపారు. అలాగే జూన్ 2 న ఉదయం 11:30 కు జరుగు విశేష హోమం కార్యక్రమంలో శ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన జీయరు స్వామి పాల్గొంటారని చెప్పారు. దీనికి సంబంధించి శుక్రవారం గోడపత్రిక విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె.వి భానోజిరావు, కె. శ్రీనివాసరావు, కోశాధికారి వి. బంగార్రాజు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్ , విష్ణు , అనంతాచార్యుల ఆధ్వర్యంలో జరుగునని అన్నారు.

# హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు
## హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్ రావు



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం తానాం గ్రామం లో బుధవారం రాత్రి హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది ..జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించారు.. రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు . హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును అని తెలిపారు. అంతే కాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు .. హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు. హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి. నాగ అప్పారావు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు (200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు.

మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావ డం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు.. మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు.. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు పాడి రైతులు పి.సన్యాసిరావు, రామారావు జగను, చిన్నమ్మలు, సూర్య మొదలైన రైతులు పాల్గొన్నారు..

# మజ్జిగ పంపిణీ



విశాఖపట్నం : విజయభాను న్యూస్ ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా, బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు , సూర్య భాగ్ జంక్షన్ లో, విశాఖ ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ వారు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ విపిన్ జైన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విపిన్ జైన్ మాట్లాడుతూ, ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయి, ఈ సమయంలో విశాఖ ఎలక్ట్రికల్ సభ్యులు ఇంత మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని, వివేకానంద సంస్థ వారిని ఆయన అభినందించారు. ఈ మజ్జిగ పంపిణీకి సహాయ సహకారాలు అందించిన వారు

విశాఖ ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మట్టపల్లి. హనుమంతరావు, సెక్రెటరీ రాజేష్ జైన్, సభ్యులు రాకేష్ జైన్, రవి కుమార్, మహేంద్ర గుప్తా మొదలైన వారు. శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి సహకారంతో, విశాఖ ఎలక్ట్రికల్ సభ్యులు ఆర్థిక సహాయ సహకారాలతో, నిత్యం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు మట్టపల్లి హనుమంతరావు తెలియజేశారు.

# విజయభాను

## సంపాదకీయం

### చెరిపేస్తే చరిత్ర చెరగదు !

కాలనాళికలో నిక్షిప్తమైన మంచి, చెడుల చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు. తొలగిస్తే తొలగిపోదు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని విద్యా సంస్థల పాఠ్యాంశాల్లో తమకు అనుకూల మైనవి ఉంచి, ప్రతికూలమైనవి తొలగించేస్తే సచ్ఛీలు రమైపోతామనే భ్రమలతో సంఘ్ పరివార్, బిజెపి చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుమాలినవి. కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో నడిచే జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సిఇఆర్టి) ఇటీవల పది, 12 తరగతుల పాఠ్యపుస్తకాల నుంచి భారతదేశ చరిత్రకు సంబంధించిన ప్రధానమైన పాఠ్యాంశాలను తొలగించడం సంఘ్ పరివార్ తుంటరి చేష్టలకు పరాకాష్ఠ. మహాత్ముని హత్య, తదనంతరం సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి ప్రధాన పాఠ్యాంశాలను తాజాగా తొలగించారు. కోవిడ్ నేపథ్యంలో సిలబస్ భారాన్ని తగ్గించే క్రమంలో హేతు బద్ధీకరణతో కొన్ని పాఠ్యాంశాలను తొలగిస్తున్నామంటూ గతేడాది ఎన్సిఇఆర్టి ప్రకటించింది. జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొదించే పాఠ్యాం శాలను, సంఘ్ పరివార్ నేతల అసలు బాగోతాన్ని చాటి చెప్పే అధ్యాయాలను, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పే అంశాలను, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను పెంపొందించే పాఠ్యాంశాలను ఇప్పటికే తొలగించారు. తాజాగా ప్రచురించిన కొత్త పుస్తకాల్లో ప్రధానంగా జాతిపిత మహాత్మాగాంధీకి సంబంధించిన పాఠ్యాంశాలు, అలాగే సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి భాగాలను తొలగించేశారు. గతేడాది సిలబస్ భారాన్ని తగ్గించాలనే పేరుతో తొలగిస్తే ఈ ఏడాది తొలగింపులకు కారణాలే చెప్పకపోవడం గమనార్హం. సంఘ్ పరివార్‌కు ప్రతికూలంగా ఉన్న పాఠ్యాంశాలు తొలగించేసి తాము సచ్ఛీలురమని అబద్ధాలు ప్రచారం చేసుకోవడానికి ఇదొక ఎత్తుగా కనిపిస్తోందే తప్ప మరో కారణమేదీ కానరాదు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచిన స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయిన చీకటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువకిశోరాలు ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి భారతావనికి స్వేచ్ఛ ప్రసాదించేందుకు నవ్వుతూ ఉరికంబమెక్కితే..పట్టుమని పది రోజులు కూడా కారాగారవాసాన్ని భరించలేక వి.డి సావర్కర్ వంటి నాటి మతతత్వ నేతలు బ్రిటీష్ పాలకులకు మోకరిల్లిన సిగ్గుమాలిన చరిత్ర సంఘ్ పరివార్‌ది. దేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత కూడా వారిది హీన చరిత్రే. మహాత్మ గాంధీ హత్య మొదలు..గోద్రా అనంతర మారణహోమం దాకా..గౌరీ లంకేష్, గోవింద్ పన్సారే, నరేంద్ర దభోల్కర్ వంటి హేతు వాదులను బలిగొన్న ముసుగు గూండాలు మొదలు కొని..దళితులను, మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న గోగూండాల వరకు.. వినాశకర, విధ్వంసకర మూఢత్వ భావజాలం నిండిన తడారని నెత్తుటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. చరిత్రను మతోన్మాద ధోరణులతో తిరిగి రాయడానికి చేస్తున్న ప్రాజెక్టులో ఇది ఒక భాగం. కేవలం మతతత్వ అభిప్రాయ భేదాలను ప్రాతిపదికగా తీసుకుని కాలగర్భంలో నిక్షిప్తమైన గతాన్ని తొలగించలేమన్న ఇంగితం కూడా మోడీ సర్కార్‌కు లేకపోయింది. మొఘల్ సామ్రాజ్యం గురించిన మొత్తం అధ్యాయాలను తొలగించడం ద్వారా చరిత్రను వక్రీకరించే మెజారిటీవాదుల ధోరణిని ఎన్సిఇఆర్టి చర్య ప్రతిబింబిస్తోంది. మహాత్మా గాంధీ హత్య, తదనంతరం ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడానికి దారితీసిన పరిస్థితులకు సంబంధించిన కీలకమైన పాఠ్య భాగాలను తొలగించడం కచ్చితంగా ఆర్ఎస్ఎస్ విచ్ఛిన్నకర, హింసాత్మక పాత్రను తుడిచిపెట్టే ఉద్దేశ్యం మినహా మరొకటి కాదు. హేయమైన ఈ చర్యలను చైతన్యశీలురైన ప్రజానీకమే తిప్పికొట్టాలి. మన రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చింది. కానీ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ విరుద్ధంగా విద్యను కేంద్రీకరించే పన్నాగాలు కొనసాగిస్తోంది. ఏకపక్షంగా నూతన విద్యా విధానాన్ని రుద్దుతోంది. కేంద్రీకరణ, కాషా యీకరణ, వ్యాపారీకరణ గావించే ఈ యత్నాలను ప్రజలందరం ప్రతిఘటించి తీరాలి. పార్లమెంటును దాటవేసి, రాష్ట్రాలను, విద్యతో సంబంధమున్న అన్ని పక్షాల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ భారత విద్యా వ్యవస్థను నాశనం చేయాలని చూస్తున్న సంఘ్ పరివార్ ఆగడాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టాలి.

# కంచరపాలెం ఫుట్పాత్ పై ఆక్రమణలు తొలగింపు



కంచరపాలెం (విజయభాను న్యూస్): కంచరపాలెం నుండి ఊర్వశి జంక్షన్ వరకు ఉన్న ఫుట్పాత్లను, కంచరపాలెం రైతుబజార్ రోడ్డు ను మరియు తాడిచేట్లపాలెం నుండి బర్మా జంక్షన్ వరకు ఉన్న ఎన్ హెచ్ 16 రోడ్డు లో ఉన్న సర్వీస్ రోడ్డులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తు మరియు రోడ్డులపై వాహనాలు నిలిపి ఉంచి పాదచారులు మరియు వాహనాలు వెళ్లేందుకు వీలులేకుండా ట్రాఫిక్ కి అంతరాయం కల్గిస్తున్నట్లుగా పలువురు స్థానిక ప్రజలు ట్రాఫిక్ సి.ఐ.మళ్ళా అప్పారావు దృష్టికి తీసుకువెలడంతో తన సిబ్బంది ఎస్ ఐ పాపారావు, హెచ్ సీ సుబ్బారావు మరియు సెక్రటేరియట్ సిబ్బందితో శుక్రవారం ఉదయం ప్రత్యేక డ్రైవ్ ద్వారా రోడ్లు పై ఉన్న ఆక్రమణలను తొలగించారు. రాంగ్ పార్కింగ్ ఉన్న వాహనాలపై కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా సి.ఐ. మల్ల అప్పారావు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రతిఒకరు సహకరించాలని పాదచారులు, వాహన దారులు వెళ్లేందుకు వీలుగా ఫుట్పాత్లను కాళీచేయాలని, ఫుట్పాత్లు ఆక్రమించడంతో పాదచారులు విద్యార్థులు రోడ్లపై నడుస్తూ యాక్సిడెంట్ బారిన పడుతున్నారని తెలిపారు. రోడ్లపై రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపై ప్రత్యేక్ డ్రైవ్ ద్వారా ట్రాఫిక్ కు అడ్డంగా ఉన్న తోపుడు బళ్ళు తొలగించడం జరిగింది అని, రోడ్డు పై ట్రాఫిక్ కి అడ్డంగా ఉన్న వాహనాలపై కేసులు నమోదు చెసి జరిమాణ విధించామని సీఐ మల్ల అప్పారావు తెలియజేశారు.



# జగనన్న ఆణిముత్యాలకు సత్కారం అభినందనీయం

## - ఆన్ లైన్ మోసాలపై కఠిన చర్యలు చేపట్టాలి

## - హార్డ్ వేర్ తయారీ రంగంలో గ్లోబల్ లీడర్ దిశగా ఇండియా

## - ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్): ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి ఇటీవల జరిగిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పేరిట సత్కరించనున్నట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పదో తరగతి పరీక్షల్లో టాప్-3లో నిలిచిన వారికి పురష్కారాలు అందజేయనున్నారని అలాగే ఇంటర్మీడియట్ లో ప్రతి గ్రూపులో టాపర్ గా నిలిచిన విద్యార్థులుకు సత్కరించనున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 1246, ఇంటర్మీడియట్ లో 1585 మంది సత్కారానికి అర్హత సాధించినట్లు ఆయన వెల్లడించారు.

### వలంటీర్లకు పురస్కారాలు....

వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసగా మూడో ఏడాది అవార్డులు అందించనున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల వలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రదానం చేయనున్నారని అన్నారు. ఉత్తమ సేవలందించిన 2,33,719 మంది వలంటీర్లకు నగదు పురస్కారాల రూపంలో రూ.243.34 కోట్లు అందించనున్నారని అన్నారు.

### ఆన్ లైన్ మోసాలపై కఠిన చర్యలు చేపట్టాలి....

దేశంలో జరుగుతున్న అనేక రకాల మోసాలలో 57 శాతం మోసాలు ఆన్ లైన్ లోనే

జరుగుతున్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. అనేక రకాలు మోసపూరిత కాల్స్ మనందరికీ తరచుగా వస్తుంటాయని ఆయన గుర్తుచేశారు. దేశంలో అనేక మోసపూరిత కాల్ సెంటర్లు కూడా నడుస్తున్నాయని, బాధాకరంగా అవి విదేశీయులను కూడా లూటీ చేస్తున్నాయని అన్నారు. ఈ మోసాలను అరికట్టేందుకు సమర్ధవంతమైన పిర్యాదు విధానం, ట్రాకింగ్, శిక్షలు అ

### హార్డ్ వేర్ తయారీ రంగంలో గ్లోబల్ లీడర్ దిశగా ఇండియా....

మొబైల్ తయారీలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారతదేశం, హార్డ్ వేర్ తయారీలోనూ గ్లోబల్ లీడర్ గా అవతరించనుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హార్డ్ వేర్ ఉత్పత్తికి సంబందించి ప్రమోషన్ స్కీం 2. కేంద్ర కేబినెట్ ఆమోదించిన అనంతరం భారతదేశంలో ల్యాప్ టాప్ లు, టాబ్లెట్లు, ఆల్ ఇన్ ఒన్ పీసీ సర్వీసెస్ మరింతగా మెరుగుపడతాయని అన్నారు. గత 8 సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్స్ తయారీలో భాతరదేశం 17 శాతం వృద్ధి రేటుతో స్థిరంగా వృద్ధి చెందుతోందని అన్నారు. ఈ సంవత్సరం ఇండియా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో రూ.9 లక్షల కోట్లు ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించిందని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబందించి అన్ని రంగాల్లో ఇండియా దూసుకెల్తోందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

## కవి సమయం

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దడమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

### ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం : విజయబాను న్యూస్, నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మరియు ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తర నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చిక్కాల విజయబాబు , ఎక్స్ కార్పొరేటర్ పోలమరశెట్టి శ్రీను, ఈతలపాక సుజాత, కొయిలాడ వెంకటేష్, కార్తీక్ కుట్ట, సంగు వాసు, మదన్, టిడిపి నాయకులు, పాల్గొన్నారు

# ప్రతిపక్ష నేత అనుచిత వ్యాఖ్యలు పై నిరసన వ్యక్తం చేస్తున్న జీవియంసి. వైసిపి శ్రేణులు




భీమునిపట్నం : విజయబానున్యూస్ : ఇళ్ళు లేనటువంటి పేద వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున పేదవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇళ్ళు పట్టాలు ఇవ్వడం తో పాటు ఇళ్ళు నిర్మించే కార్యక్రమం లో బాగంగా అమరావతి లో 50 వేలు మందికి ఇళ్ళు పట్టాలు ఇవ్వడానికి వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పేద బడుగు బలహీన వర్గాల వారిని కించపరిచేలా వైసిపి ప్రభుత్వం మీకు ఇస్తున్న సెంటు భూమి శవం పూడ్చుడానికి కూడా సరిపోతుంది అంటూ టిడిపి నేత చంద్రబాబు నాయుడు తన అహంకార బుద్ధితో చేసిన అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో శుక్రవారం భీమిలి పార్టీ కార్యాలయం ఎదుట జీవియంసి వైసిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టి ప్రతిపక్ష నేత తన మాటలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ముఖ్య నాయకులు సచివాలయ కన్వినర్ లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం (వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. అలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్ధ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# పాము కాటుకు గురైన వ్యక్తి ని కాపాడిన ఎఎన్ హెచ్ వైద్యులు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : పాము కాటు గురైన వ్యక్తిని సంగివలస ఎఎన్ హెచ్ వైద్య బృందం చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. ఈనెల 12 న మొల్లి బంగారయ్య అనేవ్యక్తికి పాము కాటు వేయగా ఆయనను కుటుంబ సభ్యులు ఎ ఎన్ హెచ్ కు చికిత్స నిమిత్తం తీసుకుని వచ్చారు. అయితే ఆయనను ఐసియు కు తరలించి హెచ్ ఓ డి రామలక్ష్మి పర్యవేక్షణలో మత్తు డాక్టర్ రాజేంద్రప్రసాద్ బృందం మత్తు ఇచ్చి వైద్యులు పి.సాయి శేఖర్, ఎ.శ్రీకాంత్, పి.విద్యాధర్ చికిత్స ప్రారంభించారు. అయితే అప్పటికే ఆయనకు పాము విషం నరాలకు వ్యాపించి శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది కలిగితే వైద్యులు కృత్రిమ శ్వాస అందించడంతో పాటు విరుగుడు మందు ఇచ్చారు. ఆయన పరిస్థితి బాగానే ఉండడంతో వార్డుకు తరలించి మరో రెండు రోజుల్లో ఆయనకు డిశ్చార్జ్ ఇస్తామని వైద్యులు చెప్పారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణ మూర్తి మాట్లాడుతూ కొన్ని రకాల పాములు కాటు వేస్తే వాపు,ఎరుపు వస్తుందని మరికొన్ని కాటు వేస్తే విషం నరాలకు వ్యాపిస్తుందనీ ఇది చాలా ప్రమాదకరమైనదనీ అన్నారు. మొల్లి బంగారయ్య కు కూడా విషపూరితమైనదే కాటు వేసిందనీ,వైద్య బృందం శ్రమించి ఆయనకు చికిత్స చేసారనీ చెప్పారు. పాము కాటు వేసిన వెంటనే దగ్గర ఉన్న ఆసుపత్రికి తీసుకుని వెళ్ళాలనీ, నాటు మందు వాడకూడదనీ చెప్పారు.

# 15,000/- లు ముగ్గురు పెషేంట్స్ కి ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : ప్రజాదర్బార్ లో వచ్చిన మెడికల్ ట్రీట్మెంట్ సమస్యలకు వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్ధిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

(1) దొండపర్తి రాము, 65సం" (పెరాలిసిస్ )

రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర, 36వార్డ్ కి రూ.5,000/-లు.

(2) బంగారు సుబ్బారావు, 63సం" ( పెరాలిసిస్ )

రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర, 36వార్డ్ కి రూ.5,000/-లు.

(3) పెట్లి వినయ్ తండ్రి పాపారావు, 47సం" ( కార్యకర్త)

రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర, 36వార్డ్ కి రూ.5,000/-లు.

రూ.ఆపదలో ఉన్నవారికి సకాలంలో ఆదుకొనే ఆపద్భాంధవుడు ఎమ్మెల్యే వాసుపల్లి గారు

వైస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి సేవలు అమోఘం

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై పరితపించే నాయకుడు ఎమ్మెల్యే వాసుపల్లి :

అనారోగ్యం తో బాధపడుతున్నవారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్తూ... వారికి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్ధిక చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

(1) రూ.5,000/- లు 36వార్డ్

రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర లో నివసించే

వైస్సార్సీపీ సీనియర్ నాయకులు దొండపర్తి రాము , 65సం" గత కొన్ని నెలలుగా పెరాలిసిస్ తో బాధపడుతున్నారని నేడు ముస్లిం ప్రజాదర్బార్ లో వైస్సార్సీపీ 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు ద్వారా తెలియజేయగానే మందుల ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం చేయాలనీ కోరిన వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకొని తన సొంత నిధుల నుండి రూ.5,000/-లు ఆర్ధిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి.

(2) రూ.5,000/-లు 36వార్డ్

రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర లో నివసించే వైస్సార్సీపీ నాయకులు బంగారు సుబ్బారావు 63సం" గత కొన్నిరోజులుగా పెరాలిసిస్ తో బాధపడుతున్నారని వైస్సార్సీపీ 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు ద్వారా తెలియజేయగానే వైస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్యం చేయించడమే కాకుండా మందుల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి రూ.5,000/-లు ఆర్ధిక సహాయం చేసినందుకు అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

(3) రూ.5,000/- లు 36వార్డ్ రంగిరీజు వీధి, ఏవిఎన్ కాలేజ్ దగ్గర లో నివసించే వైస్సార్సీపీ కార్యకర్త పెట్లి పాపారావు, 47సం" గత కొన్నిరోజుల క్రితం అందికొచ్చిన కొడుకు వినయ్ చనిపోయిన కారణంగా మెంటల్ గా డిస్టర్బ్ అయి ఇంట్లో పరిస్థితి బాగోలేక ఇబ్బందిగా ఉందని నిన్న నేడు ముస్లిం ప్రజాదర్బార్ లో ఆర్ధిక సహాయం చేయాలని కోరగా నేడు వారి ఇంటికి వెళ్లి తన సొంత నిధుల నుండి రూ.5,000/-లు ఆర్ధిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి.

ఈ సందర్భంగా ఈ రోజు ఎమ్మెల్యే ద్వారా లబ్ధి పొందిన వారు & వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్ మోహన్ రెడ్డికి & ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో...

ఎమ్మెల్యే తో పాటు చైర్మన్ కొల్లి సింహాచలం, 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 30వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాల రావు, స్టేట్ స్వచ్చాంధ్ర డైరెక్టర్ నీలాపు లక్ష్మి, ట్రస్టీ బెహరా వెంకటరత్నం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నారా సభను విజయవంతం చేసిన టీడీపీ సభ్యులకు రుణపడి ఉంటా

## రాష్ట్ర టిడిపి కార్యదర్శి బండారు

పరవాడ, విజయభాను న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పెందుర్తి నియోజకవర్గ పర్యటన దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అలానే ఇంత భారీ కార్యక్రమానికి ఏర్పాటులో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు .. ఇంత భారీ కార్యక్రమంలో ఎవరికైనా అసౌకర్యం కలిగి ఉన్న బాధ కలిగిన పెద్ద మనసుతో మమ్మల్ని క్షమిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను అని బండారు పేర్కొన్నారు.. మీరందరూ మా పట్ల చూపిస్తున్న అభిమానానికి జన్మజన్మల మీకు రుణపడి ఉంటారని తెలియజేస్తూ మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను అని అన్నారు..

# మినీ గోకులాల బిల్లులు తక్షణమే చెల్లించండి?

## ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్

విజయనగరం, విజయభాను న్యూస్ : రైతు నిర్మించుకున్న మినీ గోకులాలకు నాలుగేళ్లు పూర్తి కావస్తున్న బిల్లులు చెల్లించకపోవడం రైతులు అన్యాయం చేయడమే అన్నారు. మినీ గోగులాలు నిర్మించండని చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాని సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో రైతులను అన్యాయం చేయడమేనని ఏపీ రైతు సంఘం జిల్లా ఉప అధ్యక్షులు చల్లా జగన్ అన్నారు,, సందర్భంగా రైతులతో కలిసి వేపాడ ఎంపీడీఓ కు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అప్పులు చేసి షెడ్ లు నిర్మించిన రైతులు గగ్గోలు పెడుతున్నారు , ఏడాది క్రితం కొంత పార్ట్ బిల్లులు చెల్లించి అధికారులు ఊరుకున్నారు ,, రైతుల ఆందోళ ఆందోళన నేపథ్యంలో గతంలో నిర్మించే గోకులాలకు ఈనెల 30 లోపు నిర్మించిన షెడ్ల స్థితిని పరిశీలించి పేమెంట్లు ఇవ్వండని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా కింద స్థాయి అధికారులు మాత్రం గోకులాల బిల్లులు పట్టించుకోలేదు

అప్పటి పశు వైద్యఅధికారులు చెప్పిన విధంగా వారు చెప్పిన బ్రాండ్ వారు చెప్పిన కొలతలతో మెటీరియల్ వాడి సెట్లు నిర్మించారు,, 6 పశువుల చెడ్డకు 1.8 లక్షలు,4 పశువుల చెడ్డకు 1.2 లక్షలు పేమెంట్ ఇస్తామని రైతులతో చెప్పి షెడ్లో నిర్మించేటట్టు చేశారు

కానీ ఎంతో ఉత్సవంతో పశువుల రక్షణ కోసం సొంత పెట్టుబడి తో షెడ్లో నిర్మించిన రైతులకు అప్పులు బాధలే మిగిలాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు ఇప్పటికైనా పర్యవేక్షించి పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించకపోతే మండల జిల్లా స్థాయిలో ఉద్యమం నిర్మిస్తామని రై సంఘం నాయకులు చల్లా జగన్, మిడతన పరదేశి నాయుడు హెచ్చరించారుఈ కార్యక్రమంలో షెడ్ లో నిర్మించిన రైతులు అప్పలనాయుడు, ముమ్ములూరి సాయి, గొల్లు చందర్రావు, కిలపర్తి సత్తిబాబు, గొళ్ళ ఎర్రన్న , రొంగలి రామమరావు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తిమ్మరాజుపేట, హరిపాలెం, అచ్యుతాపురం గ్రామాల్లో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ఈ సందర్భంగా జరిగిన సభలలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ కోటేశ్వరరావు , సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టు గాంధీగా పేరుగాంచి దళితులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నైజాం నవాబు వ్యతిరేకంగా పోరాడి పేదలకు లక్షలాది ఎకరాల భూమిపంచారన్నారు. పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని పిల్లలు ఉంటే స్వార్థం వస్తుందని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకొని తన యావదాస్తిని ప్రజలకు పంచారని కొనియాడారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రజలను ఐక్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం కన్వీనర్ రొంగలి రాము, తిమ్మరాజుపేట శాఖ కార్యదర్శి ఎస్ రామ్ నాయుడు, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ కనుమనాయుడు, బుద్ధ రంగారావు, కూండ్రపు సోమునాయుడు, ఆర్ లక్ష్మి, నడుపూరు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి దృష్టికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...

## వైసిపి పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చడాన్ని విరమించుకోవాలి కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ డెలిగేట్ మెంబర్ పి చిన్నస్వామి.



అరకువేలీ, విజయభాను న్యూస్ : ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు. అరకు వ్యాలీ బస్కి. ఆటో స్టాండ్ వద్ద. కాంగ్రెస్ పార్టీ ఏపీపీసీ డెలిగేట్ మెంబర్ పి చిన్నస్వామి ఆధ్వర్యంలో వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గిరిజనులకు గిరిజన హక్కులు చట్టాలు తుంగల్లో తొక్కుతుంది 1 బెస్ట్ అవైలబుల్ స్కూలు రద్దు చేసింది 2 ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను రద్దుచేసి గిరిజన విద్యార్థి మరణానికి శాపం అయింది 3. జి. ఓ ఎమ్మెస్ నెంబర్ 3 రద్దు అయి నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా దీని మీద వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం చాలా దుర్మార్గము మార్చి 24వ తేదీన అసెంబ్లీలో వైసిపి పార్టీ గిరిజనులకు నష్టం చుకూర్చే విధంగా అన్యాయం జరిగే విధంగా బోయ బెంతు గిరిజనేత్రుల కులస్తులను గిరిజన జాబితాలో చేర్పించడానికిఅసెంబ్లీ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ. గిరిజనులకు న్యాయం కోసం భారతదేశ గౌరవ రాష్ట్రపతి వారికి భారత దేశ గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారికి మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనుల నుండి సంతకాలను సేకరించి అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపోతురాజు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ ఉపాధ్యక్షుడు పాంగి గంగాధర్, డుంబ్రిగూడా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తడబారికి భీమారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపారంగి వెంకట్ బాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేత అనుచిత వ్యాఖ్యలు పై నిరసన వ్యక్తం చేస్తున్న జీవియంసి వైసీపీ శ్రేణులు




భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఇళ్ళు లేనటువంటి పేద వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున పేదవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇళ్ళు పట్టాలు ఇవ్వడం తో పాటు ఇళ్ళు నిర్మించే కార్యక్రమం లో బాగంగా అమరావతి లో 50 వేలు మందికి ఇళ్ళు పట్టాలు ఇవ్వడానికి వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పేద బడుగు బలహీన వర్గాల వారిని కించపరిచేలా వైసిపి ప్రభుత్వం మీకు ఇస్తున్న సెంటు భూమి శవం పూడ్చడానికి కూడా సరిపోతుంది అంటూ టిడిపి నేత చంద్రబాబు నాయుడు తన అహంకార బుద్ధితో చేసిన అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో శుక్రవారం భీమిలి పార్టీ కార్యాలయం ఎదుట జీవియంసి వైసిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టి...

ప్రతిపక్ష నేత తన మాటలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో...

భీమిలి నియోజకవర్గ ముఖ్య నాయకులు సచివాలయ కన్వీనర్ లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సు ప్రవేశ పరీక్ష జూన్ 12, 13

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ప్రాథమిక విద్యలో ఉపాధ్యాయ వృత్తికి అవసరమయ్యే డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశం కొరకు డీసెట్ 2023 నోటిఫికేషన్ను పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసినది దీని ప్రకారం ఆన్లైన్లో దరఖాస్తులు ఈనెల అనగా 11 నుంచి 28 వరకు స్వీకరిస్తామని ప్రవేశ పరీక్ష జూన్ 12 మరియు 13వ తేదీల్లో జరుగు తాదని ఆసక్తిగల అభ్యర్థులు అర్హత ఫీజు తదితర పూర్తి వివరాలు మరియు ఆన్ లైన్ ధరఖాస్తు కొరకు cse.ap.gov.in వెబ్సైట్ను సందర్శించాలని భీమిలీ జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రధానాచార్యులు యు. మాణిక్యం నాయుడు తెలియచేశారు. ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

# రజనీ చివరి చిత్రం ఇదే..



లోకేశ్ కనగరాజ్‌తో రజనీకాంత్ 171వ చిత్రం తెరకెక్కించబోతున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ విషయంపై డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ మిస్కిన్ క్లారిటీ ఇచ్చారు. లోకేశ్ కనగరాజ్ నెక్ట్స్ సినిమా రజినీకాంత్‌తో ఉండబోతుందని అప్‌డేట్ ఇచ్చారు. ఇదే రజినీకాంత్ చివరి సినిమా కూడా కావొచ్చని చెప్పారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఏ జోనర్‌లో ఉండబోతుంది. రజినీకాంత్‌ను ఎలా చూపించడబోతున్నారనేది మాత్రం రివీల్ చేయలేదు. లోకేశ్ ప్రస్తుతం విజయ్ తో లియో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# జర్నలిస్టు పాత్రలో నాగచైతన్య



హీరో నాగచైతన్య నటించిన తొలి వెబ్ సిరీస్ 'దూత'. గతేడాదిలో ప్రకటించిన ఈ సిరీస్ గురించి ఆయన ఆసక్తికర విషయాలు తెలిపారు. సిరీస్ షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగు తున్నాయి. ఓటీటీ సంస్థ అమెజాన్‌లో దీన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. దేశ వ్యాప్తంగా ఇతర భాషల్లో కూడా రిలీజ్ చేయాలనుకుంటోంది. హారర్ కథతో రూపొందిస్తున్న ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో కనిపిస్తాను." అని తెలిపారు. విక్రమ్.కె కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ సిరీస్‌ను నాగచైతన్య 'థాంక్యూ' చేస్తున్నప్పుడే ప్రకటించారు. ఈ సిరీస్ జులైలో విడుదలవనుంది.

# వెండి గౌనులో ఐశ్వర్య..

## ట్రోల్స్ చేస్తోన్న నెటిజన్లు

**కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఐశ్వర్యరాయ్ వెండిగౌనులో తళుక్కున మెరిసింది. అయితే కొందరు నెటిజన్లు ఆమె డ్రెస్‌పై ట్రోల్స్ చేస్తున్నారు.**



సినిమా వేడుకలంటేనే తారలు ధరించే దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అందులోనూ ఐశ్వర్యారాయ్ బచ్చన్ లాంటి స్టార్ హీరోయిన్స్ ధరించే దుస్తులపైనే అందరి చూపులు ఉంటాయి. ఇక ఏ సినీ వేడుకలోనైనా ఐశ్వర్య విభిన్న కాస్ట్యూమ్స్‌తో కనిపించి ఆకట్టుకుంటుంది. అలా ఆమె కనిపించగానే తమ కెమెరాల్లో క్లిక్‌మనిపించేందుకు వందల మంది ఫొటోగ్రాఫర్లు సిద్ధంగా ఉంటారు. ప్రతి సంవత్సరం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు కొత్త కళ తెచ్చే ఐశ్వర్య లుక్‌పై ఈసారి మాత్రం మిశ్రమ స్పందన వస్తోంది.

ఫ్రాన్స్‌లో 76వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినీ తారలు, సెలబ్రిటీలు నూతన డిజైనర్ దుస్తుల్లో రెడ్ కార్పెట్‌పై హొయలుపోతూ కనిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ మాజీ ప్రపంచ సుందరి కూడా వెండి గౌన్‌లో తళుక్కున మెరిసింది. ఆమె ధరించిన ఈ వెండి హుడీపై కొందరు నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. 'మీరు డిజైనర్‌ను మార్చండి' అని ఒకరు అంటే.. 'వెండి హుడీ ఏంటి విడ్డూరంగా' అంటూ మరొకరు అభిప్రాయపడ్డారు. అయితే మరికొందరు మాత్రం ఫ్యాషన్‌ను మరోస్థాయికి తీసుకెళ్లారంటూ అభినందిస్తున్నారు. ప్రస్తుతం సోషల్‌మీడియాలో ఈ ఫొటోలు వైరలవుతున్నాయి.

ఇక మరోవైపు నిన్న ఊర్వశి రౌతేలా ధరించిన నెక్లెస్‌పై కూడా విభిన్న కామెంట్స్ వినిపించాయి. పింక్ కలర్ డ్రెస్‌లో బార్బీ బొమ్మలా వచ్చిన ఊర్వశి.. మెడలో మాత్రం మొసలి డిజైన్‌తో తయారు చేసిన నెక్లెస్‌ను ధరించింది. చెవి రింగులు కూడా అలాంటివే పెట్టుకోవడంతో నెటిజన్లు ట్రోల్ చేశారు. 'ఆ నెక్లెస్ కిందపడితే నిజంగా మొసలి అనుకొని భయపడతారేమో జాగ్రత్త' అని కామెంట్స్ చేశారు.

# మేమ్ ఫేమస్ మే 26న బాక్సాఫీస్ బెండ్ తీస్తుంది

## – నేచురల్ స్టార్ నాని



రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్ మరియు చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ మేమ్ ఫేమస్! దీనికి దర్శకత్వం వహించడంతో పాటు సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య మరియు సిరి రాసి ఇతర ప్రముఖ తారాగణం సుమంత్ ప్రభాస్ స్వయంగా రచన మరియు దర్శకత్వం వహించారు. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్ విడుదలైన తర్వాత యువత దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత పాటలకు కూడా మంచి స్పందన వచ్చింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రేక్షకుల ఆనందోత్సాహాల నడుమ నేచురల్ స్టార్ నాని మేమ్ ఫేమస్ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఈ నిర్మాణ సంస్థ నా హోమ్ బేనర్. ఫంక్షన్‌కు పిలిస్తే ఎటువంటి అవకాశం వున్నా వస్తానని చెప్పి వచ్చాను. థ్యాంక్ యూ సోమచ్. మేం యూత్ అని గర్వంగా చెప్పుకునే టీమ్ అంతా నన్ను పిలిచారంటే నేనూ యూత్ అని ఎగ్జైట్ మెంట్ కలిగింది. మరోసారి అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. నిర్మాతలు గుడ్ కంటెంట్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు. ఇది బిగినింగ్ మాత్రమే ఇలాంటివి డెకేట్ వరకు సెలబ్రేషన్ చేసుకోవాలి. దర్శకుడు సుమంత్ ప్రభాస్ గతంలో 'చూస్తూ.. చూస్తూ.' అనే ఓ సాంగ్ చేశాడు. అది చూశాక. తనలో మంచి ఛామ్ వుందనిపించింది. ఆ తర్వాత డాక్టర్స్‌కు అంకితంగా 'దారేలోదా..' అనే చిన్న షాట్ ఫిలిం తీసింది సుమంత్ కావడం విశేషం. ఇప్పుడు తనే హీరోగా, దర్శకుడిగా మారి మేమ్ ఫేమస్ చేయడం చాలా సంతోషంగా వుంది. నేను నా షెడ్యూల్ గేప్‌లో వచ్చాను. ఒంట్లో బాగోకపోయినా ఫంక్షన్‌కు రావాలని వచ్చాను. మీ సందడి చూస్తుంటే.. ఓ మాట అనాలనుంది.. అంటూ.. మీ ప్రమోషన్స్ చూశాను. ఈరోజుతో చాలు ఆపేయండి ఆ ట్రెండ్. మే 26న మేమ్ ఫేమస్‌కు తీసేయండి బాక్సాఫీస్ బెండ్..అంటూ డైలాగ్ చెప్పి హుషారెత్తించారు. అదేవిధంగా మీరంతా ఎంకరేజ్ చేయండి అంటూ ప్రేక్షకులనుద్దేశించి మాట్లాడారు. చిత్ర హీరో, దర్శకుడు సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ, మమ్మల్ని ఎంకరేజ్ చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెబుతున్నా. కొత్తవారిని ఎంకరేజ్ చేయడానికి నాని అన్న ముందుంటాడని వింటుంటాను. అది ఈరోజు చూశాను. చాలామంది ఫిలిం మేకర్స్ ఇలా స్టేజ్ ముందు, అందరి ముందు ఇలా వుండాలనుకోవడం డ్రీమ్. అది నాకు 24 ఏళ్ళకే ఇచ్చినందుకు నిర్మాతలకు కృతజ్ఞతలు చెబుతున్నా. నా డైరెక్టర్ టీమ్ ఎంతో సాయం చేయబట్టే సినిమా బయటకు వచ్చింది. వారికీ ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

# డెడ్ పిక్సెల్ నాకు ఎంతో ప్రత్యేకం

## – నిహారిక కొణిదెల



నిహారిక కొణిదెల, వైవా హర్ష, అక్షరు, సాయి రోనక్, భావనలు ప్రధాన పాత్రలో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డెడ్ పిక్సెల్'. అక్షరు పూల్ల అందించిన కథతో ఆదిత్య మందల ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. బీబీసీ స్టూడియోస్ ఇండియన్ ప్రై.లి., తమడా మీడియా ప్రై.లి బ్యానర్ల మీద సమీర్ గోగటే, సాయిదీప్ రెడ్డి బొర్ర, రాహుల్ తమడా సంయుక్తంగా ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ వెబ్ సిరీస్ మే 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..

దర్శకుడు ఆదిత్య మాట్లాడుతూ.. 'ఇది యువతకు ఎక్కువగా కనెక్ట్ అయ్యే వెబ్ సిరీస్. ఒక్కో పాత్రకు ఒక్కో కారెక్టరైజేషన్ ఉంటుంది. జీవితంలోని ఒక్కో దశకు ఒక్కో పాత్ర ప్రతీకగా ఉంటుంది. ఈ షోను ఇంతలా తీసేందుకు సహకరించిన తమడా మీడియాకు థాంక్స్. ఈ ప్రాజెక్ట్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. టీం అందరూ కష్టపడటం వల్లే ఇంత బాగా వచ్చింది. ఫహద్ వల్లే నేను సెట్‌లో ఎంతో సరదాగా ఉండగలిగాను. నిహారిక చేసిన పాత్రలో గ్రే షేడ్స్ ఉంటాయి. అక్షరును నేను పరిచయం చేస్తుండటం ఆనందంగా ఉంది. హర్ష లేకుండా నేను ఏ ప్రాజెక్ట్ చేయలేను. రోనక్ ప్రతీ సీన్‌లో అద్భుతంగా నటించారు. భావన అయితే ఐశ్వర్యలానే నటించింది. హాట్ స్టార్ మార్కెటింగ్ టీంకు స్పెషల్ థాంక్స్' అని అన్నారు.

నిహారిక మాట్లాడుతూ.. 'నాలుగేళ్ల తరువాత మళ్లీ ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాను. ఇది నాకు ఎంతో ప్రత్యేకం. నన్ను నేను కూడా గాయత్రి పాత్రలో ఊహించుకోలేను. కానీ మా దర్శకుడు ఆదిత్య నన్ను నమ్మి నాకు ఈ పాత్రను ఇచ్చారు. ఈ పాత్రను చేయగలని నమ్మకం ఇచ్చినందుకు థాంక్స్.

# ఆ పాత్రలే ఎక్కువగా వచ్చాయి..




'కెరీర్ ప్రారంభంలో చాలా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే'లో వెంకటేష్ లాంటి అగ్ర హీరోకు మరదలిగా నటించాను. ఆ సినిమా సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత ఎక్కువగా మరదలి పాత్రలే వచ్చాయి. సైడ్ క్యారెక్టర్లు చేయడం ఎందుకని తిరస్కరించాను. 'కార్తికేయ', 'స్వామిరారా'.. వంటి సినిమాల్లో నటించినందుకు చాలా ఆనందంగా ఉంది. 'డేంజర్' సినిమా చేసినప్పుడు నాపై చాలా రూమర్స్ వచ్చాయి. నేను అసలు పట్టించుకోలేదు. అవి రూమర్స్ అని తెలిసినప్పుడు వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు కదా' అంటున్నారు కలర్స్ స్వాతి. 'మంత్ ఆఫ్ మధు' సినిమాతో మరోసారి వెండితెరను పలకరించనున్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు.

# హీరో శర్వానంద్ పెళ్లి డేట్ ఫిక్స్..

## వివాహ వేడుకలు ఎక్కడంటే ?



ప్రముఖ హీరో శర్వానంద్, రక్షితా రెడ్డిల నిశ్చితార్థం ఈ ఏడాది ప్రారంభంలో అంగరంగ వైభవంగా జరిగిన సంగతి విదితమే. ఇరువురి కుటుంబసభ్యులు, సినీ ప్రముఖుల సమక్షంలో వీళ్లిద్దరూ ఉంగరాలు మార్చుకున్నారు. తాజాగా వీరి పెళ్లి డేట్‌ను కుటుంబ సభ్యులు ఫిక్స్ చేశారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న లీలా ప్యాలెస్‌లో జూన్ 2, 3 తేదీల్లో గ్రాండ్‌గా వివాహ వేడుకలను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక ఈ వెడ్డింగ్‌కు స్నేహితులు, ఇండిస్టీలోని సినీ ప్రముఖులకు ఆహ్వానం అందనున్నట్లు సమాచారం. పెళ్లి తేదీలను ఖరారు చేయడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వార్త చక్కర్లు కొడుతోంది. కాబోయే నూతన వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# "బేబీ"లో ప్రేమిస్తున్నా సాంగ్ ఎంతో నచ్చింది

## రష్మిక మందాన్న



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'బేబీ'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే రెండు పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. 'ప్రేమిస్తున్నా' అనే మూడో పాటను మంగళవారం విడుదల చేశారు. ఈ పాటను నేషనల్ క్రష్ రష్మిక మందాన్న చేతుల మీదుగా విడుదల చేయించి చిత్రయూనిట్. ఈ సందర్భంగా రష్మిక మందాన్న మాట్లాడుతూ.. 'ఈ రోజు రిలీజ్ చేసిన సాంగ్ నాకు బాగా నచ్చింది. ఓ రెండు ప్రేమ మేఘాలిలా అనే పాటను లూప్ మోడ్‌లో వింటూనే ఉన్నాను. ఆనంద్ మ్యూజిక్ టేస్ట్‌కు నేను ఫ్యాన్. బేబీ టీంకు ఆల్ ది బెస్ట్. విరాజ్, వైష్ణవికి కంగ్రాట్స్. నన్ను ఈవెంట్‌కు పిలిచినందుకు టీంకు థాంక్స్' అని అన్నారు.

# కదం తొక్కిన టాపార్డర్



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) ప్లే-ఆఫ్‌కు చేరడంలో విఫలమైన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలిసారి జూలు విదిలించింది. ధర్మశాల వేదికగా బుధవారం జరిగిన పోటీలో ఢిల్లీ జట్టు 15పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 213పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 8 వికెట్లు కోల్పోయి 198పరుగులు చేయగల్గింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఓపెనర్లు వార్నర్-పృథ్వీ షా కలిసి 94పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత రిలీ రోషా 37 బంతుల్లో ఆరు సిక్స్‌లు, ఆరు ఫోర్లతో 82 పరుగులు, ఫిలిప్ సాల్ట్ 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 26 పరుగులు చేశారు. వార్నర్ అవుటయ్యాక క్రీజులోకి వచ్చిన రోసోవ్ వచ్చీ రావడంతోనే అదరగొట్టాడు. 25 బంతుల్లోనే అతను అర్ధ సెంచరీ సాధించాడు. పృథ్వీషా 38 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సర్ సాయంతో 54 పరుగులు, డేవిడ్ వార్నర్ 31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 46 పరుగులు చేసి రాణించారు. పంజాబ్ బౌలర్లలో సామ్ కరన్ ఒక్కడే రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో పంజాబ్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ శిఖర్ ధావన్ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇషాంత్ వేసిన రెండో ఓవర్లో తొలి బంతికి స్లిప్‌లో అమన్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. పంజాబ్ ఖాతా తెరవకముందే ధావన్ వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత అథర్వ థాడే(55), లివింగ్‌స్టోన్(94బీ 48బంతుల్లో 5ఫోర్లు, 9సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. వీరిద్దరు ఔటయ్యాక లోయర్ ఆర్డర్ బ్యాటర్ రాణించలేకపోయారు.

# అర్హులకు సంక్షేమం అందజేయడంలో వాలంటీర్ల పాత్రే కీలకం

**- ఉత్తమ గ్రామ/వార్డు వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రధానం - జిల్లాలో 9560 మంది వాలంటీర్లకు సేవా పురస్కారాలు**

**- జిల్లా కలక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్ వ్యవస్థ కీలకపాత్ర వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లిఖార్జున వెల్లడించారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో వార్డు, గ్రామ వాలంటీర్ల సేవలకు వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందజేతకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొనగా, జిల్లాలో స్థానిక విఎమ్ఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనా థియేటర్లో ఉత్తమ సేవలందించిన గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురష్కారాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లిఖార్జున మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లే కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. గ్రామ, వార్డు వాలంటీర్లు చేస్తున్న సేవలకు ప్రభుత్వం వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామ, వార్డులలో లబ్ధిదారులను గుర్తించడం చాలా రోజులు పడుతుందని వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను గుర్తించడం చాలా సులువు అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అర్హత కలిగిన జాబితా త్వరితగతిన రూపొందించడం జరుగుతుందని, అందుకు ప్రధాన కారణం ఈ సచివాలయ వ్యవస్థేనన్నారు. కోవిడ్ కష్టకాలంలో సర్వేలను నిర్వహించడంలో, రోగులను ఆసుపత్రిలో చేర్పించడంలో వాలంటీర్లు గణనీయమైన సేవలు అందించారని అన్నారు. వాలంటీర్ పదానికి అర్థం చేకూరేలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వాలంటీర్ సేవలు ప్రస్తుతం అందించడమే కాకుండా భవిష్యత్తులో కూడా ప్రజలలో తమ పట్ల ఆదరణ, గౌరవం పెరిగే దిశగా అడుగులు వేయాలన్నారు. జిల్లాలో గల 607 గ్రామ, వార్డు సచివాలయాలలోగాను 9422 మందికి సేవా మిత్ర, 107 మందికి సేవ రత్న, 31 మందికి సేవా వజ్ర, మొత్తం 9,560 మందికి ఉగాది పురస్కారాలు అందించి సత్కరించేందుకు జిల్లా కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4 మండలాల్లో 4 మందికి సేవా వజ్ర, 20 మందికి సేవా రత్న, 872 మందికి సేవా మిత్ర, అలాగే జిల్లాలో ఉన్న 7జోన్లలో 27 మందికి సేవా వజ్ర, 87 మందికి సేవా రత్న, 8550 మందికి సేవా మిత్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు.

సేవా మిత్ర (రూ.10,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా), సేవారత్న (రూ.20,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా), సేవా వజ్ర (రూ.30,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా) ఇచ్చి సత్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు అందించే సేవలు చిత్తశుద్ధితో అందించాలని స్పష్టం చేశారు. మండల, జోనల్ స్థాయిలో నేటి నుండి 10 రోజుల పాటు ప్రతి సచివాలయము పరిధిలో స్థానిక శాసనసభ్యుల మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు.

జివిఎంసి కమీషనర్ సి ఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019 ఆగస్టునుండి వాలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారు చేసిన సేవలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురష్కారాలతో ప్రభుత్వం సన్మానిస్తుననట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకుల అనుగుణంగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లు గురుతర బాధ్యత పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. సేవ చేయడం వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. మరిన్ని సేవలు అందించాలని ఆమె కోరారు. అంకితం భావంతో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు అందిస్తున్న అందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమ దేవి, డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీధర్, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిసియంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.


# డీసీఐ ఏడీ అండ్ చైర్మన్ గా పోర్ట్ చైర్మన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదనపు డైరెక్టర్ మరియు చైర్మన్ గా విశాఖపట్నం పోర్టు అధారిటీ చైర్ పర్సన్ డాక్టర్ మదేయాన్ అంగముత్తు నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను డిసిఐ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ శుక్రవారం జారీ చేశారు. డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో తదుపరి నిర్ణయం తీసు కుంటారు. అప్పటివరకు డాక్టర్ అంగముత్తు ఆ పదవిలో కొనసాగనున్నారు.

# సింహాచలం అప్పన్న హుండీ లెక్కింపు

## చందనోత్సవం నేపథ్యంలో 3కోట్ల 5లక్షల భారీ ఆదాయం



సింహాచలం, (విజయభాను న్యూస్) : శ్రీ వరాహలక్ష్మీనర సింహస్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం గురువారం శుక్రవారం నాడు ఆలయ ఈ ఓ త్రినాధరావు ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 29రోజులకు గాను నగదు రూపంలో 3కోట్ల 5లక్షల 44వేల 183 రూపాయలు సమర్పించ గా బంగారం 200గ్రాములు, వెండి 23కేజీ ల 700 గ్రాములు పలు దేశాలకు చెందిన కరెన్సీభక్తులు సమర్పించారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓర్వలేకున్నా చంద్రబాబు

- ఇటు ప్రభుత్వాన్ని, అటు బడుగు బలహీన వర్గాలను అవమానిస్తున్నారు
- ప్రజలకు బేషారతుగా క్షమాపణలు చెప్పాలి
- చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసన తెలియజేసిన కె.కె రాజు




విశాఖ నార్త్/కంచరపాలెం(విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాల ద్వారా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓర్వలేకున్నా చంద్రబాబు నాయుడు అవాకులు చవాకులు పలుకుతున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పేర్కొన్నారు. విశాఖ, విజయనగర జిల్లాల పర్యటనలో ఉన్న టీడీపీ నేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం కెకె రాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం ఊర్వశి జంక్షన్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఇళ్ళు లేని ప్రతీ పేదవాడికి సొంతిల్లు కల్పించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమం చేపట్టటమే కాకుండా. అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించారని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమములు చేపడుతుంటే ఓర్వలేని ఈ ప్రతిపక్ష నేత చంద్రబాబు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ" అంటూ అహంకారపూరిత వాఖ్యలు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. బేషరతుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని. లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలీ,కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతిశ్రీనివాసరావు,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,చల్లా రజినిఈశ్వరరావు,కె.వి.యంన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లు కొల్లాబత్తుల వెంగళరావు, బులుసు జగదీశ్,పోతు సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మీ,నీలి రవి,కె.పి రత్నాకర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,అనుబంధ సంఘాల జోనల్ ఇంచార్జ్ లు యం.సునీల్,తుళ్ళి చంద్ర శేఖర్,అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, బి.రాధ,రాష్ట్ర డైరెక్టర్లు,సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం జిల్లాలో పనిచేయుచున్న అర్హులైన పత్రికా ప్రతినిధులు www.ipr.ap.gov.in వెబ్ సైట్ నందు ఆన్ లైన్ ద్వారా అక్రిడిటేషన్ ధరఖాస్తులను అప్లోడ్ చేసిన తదుపరి సదరు ఆన్ లైన్ అప్లికేషన్ తో పాటు జతపరచిన కాఫీలను జిల్లా పౌరసంబంధాల కార్యాలయం విశాఖపట్నం నందు సమర్పించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విషయమై గత నెల 28వ తేదిన మరియు ఈ నెల 15వ తేదిన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు . ఈ నెల 25వ తేది వరకు www.ipr.ap.gov.in వెబ్ సైట్ నందు అప్లోడ్ చేసిన తదుపరి సదరు ఆన్ లైన్ అప్లికేషన్ తో పాటు జతపరచిన కాఫీలను జిల్లా పౌరసంబంధాల కార్యాలయం విశాఖపట్నం నందు సమర్పించిన వాటిని అక్రిడేషన్ కార్డుల మంజూరు కై పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టబడునని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

(pl note that 25 th is not last date)

# రైల్వే మార్గాలలో గంజాయి అక్రమ రవాణా నివారించండి

- రైల్వే మరియు నగర పోలీసుల ఉమ్మడి కార్యాచరణ తోనే సాధ్యం
- నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ త్రివిక్రమ వర్మ





విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): "డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ శుక్రవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్.పి.ఎఫ్, జి.ఆర్.పి.ఎఫ్, ఎస్.ఈ.బి, సిటీ టాస్క్ ఫోర్స్, క్రైమ్స్ మరియు రైల్వే స్టేషన్ పరిధిలో గల లా అండ్ ఆర్డర్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్యముగా నగరము మీదుగా నడుస్తున్న రైల్వే మార్గాల ద్వారా జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నివారించేందుకు తీసుకోవాల్సిన అన్ని చర్యలపై చర్చించారు. ఏయే మార్గాలలో అక్రమ రవాణా జరుగుతుంది మొదలు, గత సంవత్సర కాలం నుండి నమోదైన కెసుల వివరాల విశ్లేషణ, అక్రమరవాణా జరుగుతున్న తీరు వాటిపై అన్ని శాఖలు తీసుకుంటున్న చర్యలను ఉమ్మడిగా చర్చించారు. సమాచార మార్పిడికి, ఇతర అవసరాలకు మరియు ఫిర్యాధులకు టోల్ ఫ్రీ నంబరు అయిన 14500 కు డైల్ చేయవలసినదిగా తెలిపారు.

డి.సి.పి-01,డి.సి.పి-02,డి.సి.పి(క్రైమ్స్) ఆర్.పి.ఎఫ్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆర్.పి.ఎఫ్, జి.ఆర్.పి.ఎఫ్, ఎస్.ఈ.బి, సిటీ టాస్క్ ఫోర్స్, క్రైమ్స్ మరియు రైల్వే స్టేషన్ పరిధిలో గల లా & ఆర్డర్ వారు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో రైల్వే మార్గాలలో అక్రమ రవాణాకి పూర్తి అడ్డుకట్ట వేయడం జరుగుతుంది అని తెలిపారు.

# ఏయూ పరిశోధకురాలికి యోగ శిరోమణి పురస్కారం

ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ విభాగం పరిశోధకురాలు చిట్టూరి శ్రావణికి ప్రతిష్టాత్మక యోగా శిరోమణి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా శ్రావణిని ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. నెల రోజులు పాటు ఉత్తరకాశీలో యోగ వేదాంత ఫారెస్ట్ అకాడమి, శివానంద యోగ వేదాంత ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని కఠోర యోగ శిక్షణ పొందారు. యోగాకు విస్తృత ప్రాచుర్యం తీసుకురావడానికి చిట్టూరి శ్రావణి చేస్తున్న కృషిని గుర్తిస్తూ శివానంద యోగ వేదాంత ఆశ్రమం యోగ శిరోమణి పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, చిట్టూరి శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com